క్లుప్తంగా

ఇష్టానుసారంగా మట్టి తరలింపు



తరలిస్తున్న మట్టి

ఆత్మకూర్ (ఎస్) : ముక్కుడుదేవులపల్లి గ్రామంలోని పిల్లబోయినకుంట చెరువు మట్టిని కొందరు అక్రమంగా తరలిస్తున్నారు. గత కొద్ది రోజులుగా అక్రమదారులు చెరువు మట్టిని తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆందోళన చెందుతున్నారు. మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

అనాథాశ్రమానికి ప్లేట్లు, బియ్యం అందజేత



ప్లేట్లు, బియ్యం అందజేస్తున్న దాతలు

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన బొడ్డు నవీన్ ఇటీవల జనగామ జిల్లా మొండ్రాయి సమీపంలోని గిర్నితండా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ సందర్భంగా గురువారం మృతుడి కుటుంబ సభ్యులు బొడ్డు నవీన్ జ్ఞాపకార్థం గ్రామంలోని మదర్ థెరిస్సా అనాథాశ్రమానికి ప్లేట్లు, 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డు వెంకన్న, పద్మ, నాగరాజు, అనిత, స్వామి, కన్నెబోయిన అనూష, లింగరాజు, వల్లాల భానుప్రకాశ్, బాలు, సమీరా, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

10, 11తేదీల్లో వీఓఏల మహాధర్నా



ఏపీఎంకు వినతిపత్రం ఇస్తున్న వీఓఏలు

ఆత్మకూర్ (ఎస్) : ఈ నెల 10, 11 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే వీఓఏల మహాధర్నాను విజయవంతం చేయాలని వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు పి.సంధ్య అన్నారు. గురువారం ఏపీఎం మంజులకు వినతిపత్రం అందించి మాట్లాడారు. ప్రభుత్వం వీఓఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన మహాధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయనిర్మల, జి.యాకూబ్, వెంకటమ్మ, జి.అనిత, బోజ్య, రాణి, పద్మ పాల్గొన్నారు.

విద్యుత్ కోతలు నివారించాలని ధర్నా

నడిగూడెం : మండల కేంద్రంలోని వ్యవసాయ బావులు, బోర్లకు విద్యుత్ కోత నిలిపివేసి, త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా చేయాలని గురువారం మండల కేంద్రానికి చెందిన రైతులు స్థానిక సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. వ్యవసాయ బోర్లు, బావులకు ఇష్టారాజ్యంగా విద్యుత్ కోతను విధిస్తున్నారని, విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పొలాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో రైతులు నక్క సైదులు, గునుగుంట్ల పెదలింగరాజు, చిమట వీరబాబు, పోతురాజు, నరేష్, మహేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ వర్కర్ నర్సయ్యకు నివాళి

నాగారం : మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ వర్కర్ గైగుళ్ల నర్సయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా సర్పంచ్ యారాల నర్సింహారెడ్డి, గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ల సంఘం మండల అధ్యక్షుడు బుక్క అంజయ్య, జీపీ సిబ్బంది గురువారం మృతుడి భౌతికకాయాన్ని సందర్శించి, మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది రమేష్, లక్ష్మీనర్సయ్య, పద్మ, సరిత, వెంకన్న, మల్లయ్య, అశోక్, పరశురాములు, ఎల్లయ్య, వీరాచారి, శ్రీనివాసచారి, సోమయ్య, నాగచారి, సతీష్, మహేష్, ప్రశాంత్, పేరాల వెంకన్న, యాదగిరి, ప్రభాకర్, వెంకటయ్య, రాములు, గోరేపాష, పృథ్వీ, వెంకటమ్మ, ఎల్లమ్మ, సోమక్క, మారమ్మ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



నర్సయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జీపీ సిబ్బంది

ముగిసిన పెద్దగట్టు జాతర



పెద్దగట్టు జాతర చివరిరోజు లింగమంతులస్వామి ఆలయం సమీపంలోని పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు



లింగమంతులస్వామి దర్శనానికి క్యూలో వెళ్తున్న భక్తులు



హుండీ ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది



ఆలయంలో స్వామిని దర్శించుకున్న మున్సిపల్ కమిషనర్‌ను సన్మానిస్తున్న పెద్దగట్టు చైర్మన్ కోడి సైదులు యాదవ్



ఆలయం వద్ద భేరీలతో యాదవులు



కొబ్బరికాయలు కొడుతున్న భక్తులు

సుధాకర్ పీవీసీ ఆధ్వర్యంలో అన్నదానం



అన్నదానంలో పాల్గొన్న పోలీసులు

సూర్యాపేట : సుధాకర్ పీవీసీ ఆధ్వర్యంలో గత ఏడేళ్లుగా పెద్దగట్టు జాతర వద్ద పోలీసులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు. జాతర సందర్భంగా ఈఏడాది కూడా పోలీసులకు ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నేడు సర్వసభ్య సమావేశం

నాగారం : నాగారం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కూరం మణివెంకన్న తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. మండల సర్వసభ్య సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని కోరారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు



పస్తాలలో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న శశికుమార్

నాగారం : ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చని ఆయిల్‌పా కంపెనీ జిల్లా మేనేజర్ జె.హరీష్ అన్నారు. గురువారం పస్తాల గ్రామంలో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆయిల్‌పామ్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో మాట్లాడారు. నీటి వసతి ఉన్న రైతులు వరికి ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్‌పాం పంటను సాగు చేసుకోవాలన్నారు. ఆయిల్‌పాం సాగు చేసినట్లయితే తక్కువ సమయంలో అధిక దిగుబడితో పాటు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఆయిల్‌పాం పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయిల్‌పాం పంటను మార్కెటింగ్ ఇబ్బందులు లేకుండా నేరుగా కంపెనీ కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పతాంజలి లిమిటెడ్ ఆయిల్‌పాం కంపెనీ క్షేత్ర అధికారి వి.శశికుమార్, ఫీల్డ్ సూపర్‌వైజర్ రంగు ముత్యంరాజు, రైతులు మల్యాల అశోక్, వడ్లకొండ వెంకన్న, బక్కయ్య, సోమయ్య, వీరస్వామి, లింగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

చీదెళ్ల దేవాలయంలో ప్రత్యేక పూజలు

పెన్‌పహాడ్ : చీదెళ్ల గ్రామంలోని శ్రీ లక్ష్మీతిరుపతమ్మ గోపయ్య స్వాముల ఆలయంలో రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ జిల్లా అధ్యక్షుడు చామకూరి మహేందర్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంస్కృతీ సంప్రదాయాలకు దేవాలయాలు నిదర్శనమని అన్నారు. అనంతరం ఆయనను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, జంపాల శివ, జాల నాగరాజు, దేశగాని చింటు, సాయి, దేశగాని ఉదయ్, పోతురాజు భాస్కర్, మహేష్, అఖిల్, పవన్, దిలీప్, రాజేష్, నరేష్ పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న చామకూరి మహేందర్

అద్దంకి, వడ్డేపల్లికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వొద్దు

తిరుమలగిరి : తుంగతుర్తి అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున అద్దంకి దయాకర్, వడ్డేపల్లి రవిలకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వొద్దని గుండెపురి ఎంపీటీసీ జమ్మిలాల్ కోరారు. గురువారం తిరుమలగిరిలో విలేకరులతో మాట్లాడారు. అద్దంకి దయాకర్ కార్యకర్తలను ఏ రోజు కూడా పట్టించుకోలేదని అన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నిలబడి మళ్లీ ఎన్నడు కూడా నియోజకవర్గానికి రాలేదని తెలిపారు. వడ్డేపల్లి రవి గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు అమ్ముడుపోయి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశాడని, కాంగ్రెస్ ఓటమికి కారకుడయ్యారని అన్నారు. ఈ ఇద్దరికి తప్ప ఇతరులు ఎవరికి టికెట్ ఇచ్చినా కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుస్తారని తెలిపారు. ఈ సమావేశంలో ధరావత్ రామోజీ, గుగులోతు రాజునాయక్, బానోతు సోమాని, గుగులోతు ప్రేమ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



మద్దిరాలలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎస్‌ఏ.రజాక్



అర్వపల్లిలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎంపీపీ రేణుక, జెడ్పీటీసీ వీరప్రసాద్

మద్దిరాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కల్యాణ లక్ష్మి పథకం నిరుపేద కుటుంబాలకు వరంలాంటిదని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, తహసీల్దార్ అమీన్‌సింగ్, నాయకులు నాగెల్లి శ్రవణ్‌కుమార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

మండల పరిధిలోని మామిళ్లమడవ గ్రామానికి చెందిన ధరావత్ రాజు, జి.కొత్తపల్లి గ్రామానికి చెందిన పగిండ్ల భిక్షంకు మంజూరైన రూ.45వేలు, రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక టీఆర్‌ఎస్ కార్యాలయంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్ గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, దుగ్యాల రవీందర్‌రావు, కన్న వీరన్నగౌడ్, జిలకర చంద్రమౌళి, మల్లు కళింగారెడ్డి, ఎంపీటీసీలు శిరంశెట్టి వెంకన్న, అవిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : తల్లిదండ్రులకు ఆడపిల్లలు భారం కావొద్దనే ఉద్దేశంతోనే సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. రామన్నగూడెంలో గురువారం మండలంలోని 127 మందికి మొత్తం రూ. 1,27,14,732 విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, తహసీల్దార్ పి.యాదగిరిరెడ్డి, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, బొడ్డు రామలింగయ్య, ఆర్‌ఐ కరుణాకర్, సర్పంచ్‌లు ఉషారాణి, పి.శేఖర్, నర్సయ్య, స్వాతిరవీందర్ నాయక్, మాణిక్యం, పద్మ, ఉపేంద్రలింగరాజు, ఎంపీటీసీలు, వీఆర్‌ఏలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో భూసారం పెంపు



ఎరువు తయారు చేస్తున్న శాస్త్రవేత్తలు, రైతులు

మోతె : ప్రకృతి వ్యవసాయంతోనే భూసారం పెరుగుతుందని అరవిందో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎ.కిరణ్ అన్నారు. గురువారం సిరికొండలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయంతో పంటలు అధికంగా దిగుబడి వస్తాయన్నారు. విదేశీ పరిజ్ఞానాన్ని వదిలి వ్యవసాయంలో పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలన్నారు. పెరుగుతున్న భూతాపం, వాతావరణ మార్పులకు గోఆధారిత వ్యవసాయం సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు నరేష్, మండల విస్తరణ అధికారి కార్తీక్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు కోదాడకు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

కోదాడ : చిలుకూరు మండలం బేతవోలులో జరిగే కనకదుర్గమ్మ జాతరలో పాల్గొనేందుకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం కోదాడకు వస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ గురువారం ప్రకటనలో తెలిపారు. మాధవరం నుంచి బైక్‌ర్యాలీ, కారు ర్యాలీతో ఆయనకు స్వాగతం పలకనున్నట్లు పార్టీ నాయకులు కె.శ్రావణ్‌కుమార్ తెలిపారు.

‘కంటి వెలుగు’ను సద్వినియోగం చేసుకోవాలి



సూర్యాపేట : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ



తిరుమలగిరి : ఖోక్యానాయక్ తండాలో వైద్యశిబిరం ప్రారంభిస్తున్న ఎంపీపీ స్నేహలత



మద్దిరాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న మండల వైద్యాధికారిని ఆశ్రీత



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో కంటి వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి రూపేందర్‌సింగ్

సూర్యాపేట : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని 40, 38వ వార్డుల్లో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్య తెలంగాణే సీఎం కేసీఆర్ ఆకాంక్ష అని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, వార్డు కౌన్సిలర్ తాహేర్ పాష, గండూరి రాధికరమేష్, మెడికల్ ఆఫీసర్లు, పీఎంఓలు, డీఈఓలు, ఏఎన్‌ఎంలు, టీఎంసీలు, మున్సిపాలిటీ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత కోరారు. గురువారం ఖోక్యానాయక్ తండాలో కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ ధరావత్ హైమావతి రామోజీ, ఎంపీటీసీ సభ్యులు మంగమ్మ, పంచాయతీ అధికారి మారయ్య, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మద్దిరాల : ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారిని ఆశ్రీతరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఆమె పరిశీలించి మాట్లాడారు. ఇప్పటి వరకు 2355 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 444మందికి కంటి అద్దాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పర్శానాయక్, సూపర్‌వైజర్ చిన్ని, ఏఎన్‌ఎంలు సరస్వతి, పల్లవి, రవీంద్రనాథ్ ఠాగూర్, నజీర్, ఆశాకార్యకర్తలు లింగమ్మ, రేణుక, లక్ష్మి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కంటి పరీక్ష చేయించుకోవాలి

అర్వపల్లి : 18ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి టి. రూపేందర్ సింగ్ కోరారు. గురువారం జాజిరెడ్డిగూడెంలో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ఇప్పటి వరకు గ్రామంలో 1781 మందికి కంటి పరీక్షలు చేసి 325 మందికి అద్దాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ చినపాక మణిరత్నం, సీహెచ్‌ఓ ఎల్. చరణ్, కంటి వైద్య నిపుణుడు వేణు, ఏఎన్‌ఎంలు సైదమ్మ, శకుంతల, హెల్త్ అసిస్టెంట్ కుంభం వీరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు



పెన్‌పహాడ్ : మాట్లాడుతున్న సంకినేని



అర్వపల్లి : విరాళం అందజేస్తున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు, కడియం రామచంద్రయ్య

పెన్‌పహాడ్ : తనపై, తన కుమారుడిపై బీఆర్‌ఎస్ నాయకులు పెట్టే అక్రమ కేసులకు భయపడేది లేదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సత్య గార్డెన్స్‌లో నిర్వహించిన బీజేపీ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు ప్రచారంతో బీఆర్‌ఎస్ నాయకులు పబ్బం గడుపుతున్నారని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ దేశ అభివృద్ధి కోసం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలే రాష్ట్రంలో బీజేపీని గెలిపిస్తాయని తెలిపారు. ఈ నెల 15నుంచి నియోజకవర్గంలో ప్రజాగోషా – బీజేపీ భరోసా అనే నినాదంతో నియోజకవర్గ వ్యాప్తంగా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాగోషా – బీజేపీ భరోసా కార్యక్రమం మండల కన్వీనర్‌గా పోకల రాములు, సభ్యులుగా చెన్ను రమణారెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, గుడిపూడి శ్రీను, నూనావత్ నరహరి, బొలిశెట్టి పిచ్చయ్య, మాలోతు నాగునాయక్, గాయం వెంకట్‌రెడ్డి, మాలోత్ వీరునాయక్, దొంగరి అశోక్‌కుమార్, తాళ్లపల్లి మధులను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోకల రాములు, కట్కూరి కార్తీక్‌రెడ్డి, సలిగంటి వీరేంద్ర, పోకల వెంకటేశ్వర్లు, చెన్ను రమణారెడ్డి, నరహరి తదితరులు పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణానికి విరాళం

అర్వపల్లి : బొల్లంపల్లిలో నూతనంగా నిర్మించే విశాలాక్షి సమేత విశ్వేశ్వరస్వామి దేవాలయ (శివాలయం) నిర్మాణానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య రూ. 50,116 విరాళాన్ని ప్రకటించారు. ఆ నగదును గురువారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు సమక్షంలో ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ బాధ్యులు సంకినేని, కడియం రామచంద్రయ్యలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దానం సుజాత యాదగిరి, సీనియర్ నాయకుడు కోనేటి రంగయ్య, శాగంటి నాగరాజు, పంది సురేందర్, గద్దగూటి వంశీ, బీజేపీ మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని నెమ్మికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996–97లో పదవ తరగతి చదివిన కోటినాయక్ తండాకు చెందిన భానోత్ మధు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో అప్పటి పదోతరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు మృతుడి కుటుంబానికి రూ.25 వేల ఆర్థికసాయం అందించారు. అదే విధంగా శ్రీ కృష్ణ యాదవ ట్రస్టు ఆధ్వర్యంలో డాక్టర్ ఊర రామ్మూర్తి రూ.10 వేల ఆర్థికసాయం అందించారు. అంతకుముందు బాధిత కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మృతుడి స్నేహితులు ఉపేంద్రాచారి, బుడిగె సైదులు, గోపగాని సత్యం, మడ్డి మల్లేష్, అచ్చమ్మ, మీరా, శంకర్, కోటి నాయక్‌తండా సర్పంచ్ మంగమ్మమంగ్యానాయక్, జాటోత్ దశరథ, సంద్యాల సైదులు, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మృతుడి స్నేహితులు

ఆదర్శపాఠశాలలో వర్క్‌షాప్



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ శంకర్ నాయక్

సూర్యాపేట రూరల్ : ఇమాంపేట ఆదర్శ పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో ఐఓటీ, రాస్ప్బెర్రిపై రెండు రోజుల పాటు పైథాన్ ప్రోగ్రామింగ్ నిర్వహిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శంకర్ నాయక్ తెలిపారు. గురువారం ఆయన పాఠశాలలో మాట్లాడారు. ఇంజనీరింగ్‌లో తెలుసుకోవాల్సిన అనేక విషయాలను ఈ వర్క్‌షాపు ద్వారా ముందుగానే విద్యార్థులకు నేర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో, సాఫ్ట్‌వేర్ రంగంలో ఉత్తమంగా రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధికారుల సందర్శన

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామ పంచాయతీ ఆవాసం తూర్పుతండాలో బానోతు భిక్షంకు చెందిన పాడిగేదె విద్యుదాఘాతంతో మరణించడంతో గురువారం సంఘటన స్థలాన్ని మండల పశువైద్యాధికారి డాక్టర్ బి. అర్జున్, డిస్కం ఏఏఈ శ్రీకాంత్, లైన్‌మెన్ శ్యాంసుందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరాజు పరిశీలించారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని బాధిత రైతుకు తెలియజేశారు.

అంగవైకల్య నివారణకు కృషిచేయాలి



ఫిజియోథెరపీ నిర్వహిస్తున్న డాక్టర్ కృష్ణ

నూతనకల్ : అంగవైకల్య నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఫిజియోథెరపీ డాక్టర్ కృష్ణ కోరారు. గురువారం మండల రీసోర్స్ భవనంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా చిన్నారులతో పలు ఎక్సర్‌సైజ్‌లు చేయించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల తల్లిదండ్రులు క్రమం తప్పకుండా ఇంటి వద్ద ఎక్సర్‌సైజ్‌లు చేయించాలని, పిల్లల్లో అంగవైకల్య నివారణకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విద్యాసాగర్, ఐఆర్టీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లాత్ బ్యాగుల పంపిణీ

తిరుమలగిరి : తిరుమలగిరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామచంద్రంగౌడ్ మాట్లాడారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఐతె శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, కృష్ణకుమార్, వెంకటేశ్వర్లు, కృష్ణమాచారి, పద్మారెడ్డి, లక్ష్మణ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో ఉపాధ్యాయులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు